ఆలయ శంకుస్థాపనకు రండి

- కేటీఆర్‌కు ఆహ్వానించిన యాదవులు

సిరిసిల్ల రూరల్: కేటీఆర్‌ను ఆహ్వానిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

సిరిసిల్లరూరల్: మార్కండేయ జయంతి వేడుకలకు రావాలని కేటీఆర్‌కు ఆహ్వానపత్రిక అందిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 7: మండెపల్లిలో మహంకాళి ఆలయ శంకుస్థాపనకు రావాలని రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను మండెపల్లికి చెందిన యాదవ సంఘం సభ్యులు ఆహ్వానించారు. కేటీఆర్ సానుకూలంగా స్పందించడంతో వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్ గౌడ్, ఎంపీటీసీ బుస్స స్వప్న, నాయకులు బుస్స లింగం, గనప శివజ్యోతి, గనప మదన్‌రెడ్డి, గొల్ల కురుమ సంఘ అధ్యక్షుడు అమరగొండ మొండయ్య ఉన్నారు.

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 7: సిరిసిల్ల పట్టణంలో జరిగే రామప్ప, మడేలేశ్వర స్వామి, గంగమ్మ జాతర, మార్కండేయ స్వామి జాతర ఉత్సవాలకు రావాలని ఆయా సంఘాల ప్రతినిధులు బుధవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్‌ను కోరారు. అదేవిధంగా ఈనెల 12న సిరిసిల్లలోని శిశభక్త మార్కండేయ స్వామి శోభాయాత్ర, శివభక్త మార్కండేయ స్వామి జయంత్యుత్సవాల్లో అతిథిగా పాల్గొనాలని సిరిసిల్ల పద్మశాలీ సంఘం నాయకులు రామన్నను ఆహ్వానించారు. ఇక్కడ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, నాయకులు బొల్లి రామ్మోహన్, మ్యాన రవి, గాజుల బాలయ్య ఉన్నారు.

వృద్ధులకు ప్రభుత్వం అండ

- రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమశాఖ కార్యదర్శి వాకాటి కరుణ
- వృద్ధాశ్రమం, కేజీబీవీ సందర్శన

సిరిసిల్ల రూరల్: తంగళ్లపల్లిలోని కేజీబీవీలో విద్యార్థినులతో మాట్లాడుతున్న వాకాటి కరుణ, పక్కన కలెక్టర్ అనురాగ్

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 7: వృద్ధులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఎవరూ అధైర్యపడొద్దని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి వాకాటి కరుణ పేర్కొన్నారు. తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని బుధవారం ఆమె సందర్శించారు. ఆశ్రమంలోని 33మంది వృద్ధులను ఆత్మీయంగా పలుకరించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకొని పండ్లు పంపిణీ చేశారు. ఆశ్రమంలోని వసతులను అడిగి తెలుసుకున్నారు. సొంత కుటుంబ సభ్యులుగా, కంటికిరెప్పలా సిబ్బంది చూసుకుంటున్నారని వృద్ధులు చెప్పారు. అనంతరం పద్మనగర్‌లోని కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని సందర్శించారు. కేజీబీవీలో గ్రామీణ ప్రాంత కిశోర బాలికల జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ సౌజన్యంతో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న షేరో ప్రాజెక్టు అమలు తీరును కలెక్టర్ అనురాగ్ జయంతి,అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి పర్యవేక్షించారు. పిల్లలకు సైన్స్‌పాఠాలు, టెక్నాలజీ, మ్యాథమెటిక్స్ తదితర సబ్జెక్టుల్లో నైపుణ్యం పెంపొందించడానికి ప్రత్యేక పరికరాల ద్వారా అందిస్తున్న శిక్షణ తీరు, వివిధ రకాల కృత్యాలను పరిశీలించారు. ఇక్కడ ఎంపీపీ మానస, జిల్లా సంక్షేమశాఖాధికారి లక్ష్మీరాజం, కేజీబీవీ ఎస్‌వో శ్యామల, ఆశ్రమ నిర్వాహకులు ఉన్నారు.

రాజన్న సన్నిధిలో పూజలు

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 7: వేములవాడ రాజన్నను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి వాకాటి కరుణ దర్శించుకున్నారు. నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వదించగా, ఈవో కృష్ణప్రసాద్ స్వామివారి ప్రసాదం అందించారు. ఇక్కడ ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ మహేశ్, ఏఈవో శ్రీనివాస్, పర్యవేక్షకుడు తిరుపతిరావు, ఇన్‌స్పెక్టర్ అశోక్ ఉన్నారు.

'సిరి పోషణ'తో పోషకాహార లేమికి చెక్

ముస్తాబాద్, ఫిబ్రవరి 7: పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు జిల్లాలో ప్రయోగాత్మకంగా 'సిరి పోషణ' కార్యక్రమాన్ని చేపట్టామని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి వాకాటి కరుణ పేర్కొన్నారు. ఆరేండ్ల లోపు చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు వారానికోసారి రాగి లడ్డూలు, రాగిజావ, మొలకెత్తిన విత్తనాలు, మల్టీ మిల్లెట్ లడ్డూ పంపిణీ చేసేందుకు గానూ చేపట్టిన సిరి పోషణ ఫైలెట్ ప్రాజెక్టును బుధవారం ఆమె ముస్తాబాద్ మండలం పోత్గల్ గ్రామంలో కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి ప్రారంభించి, మాట్లాడారు. సిరి పోషణ ఫైలెట్ ప్రాజెక్టు ద్వారా పోషకాహార లోపం తగ్గుతుందన్నారు. ఇక్కడ జడ్పీ చైర్‌పర్సన్ అరుణ, కలెక్టర్, అదనపు కలెక్టర్ పూజారిగౌతమి, జిల్లా సంక్షేమశాఖాధికారి లక్ష్మీరాజం, సీడీపీవో అలేఖ్య, తహసీల్దార్ గణేశ్, ఎంపీడీవో రమాదేవి, ఆనందిని, విజయ, స్వర్ణలత, పద్మ, బాలకిషన్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

'ఠాణాదివస్'తో ప్రజలకు మరింత చేరువగా..

- ఎస్పీ అఖిల్ మహాజన్

ముస్తాబాద్ ఠాణాలో వినతులు స్వీకరిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

ముస్తాబాద్, ఫిబ్రవరి 7: గ్రామీణ ప్రాంత ప్రజలకు పోలీసుల సేవలు మరింత చేరువగా అందిచడమే లక్ష్యంగా ఠాణా దివస్ కార్యక్రమాన్ని ప్రతినెల మొదటి మంగళవారం జిల్లాలోని ఒక పోలీస్‌స్టేషన్‌లో నిర్వహిస్తున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. మంగళవారం ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ప్రజల నుంచి 68 అర్జీలు స్వీకరించారు. వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తర్వాత తుర్కపల్లిలో రూ.70వేలతో ఏర్పాటు చేసిన ఐదు సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఇక్కడ డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, సీఐ సదన్‌కుమార్, ఎస్ఐ శేఖర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

మాతాశిశు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ

కలెక్టరేట్, ఫిబ్రవరి 7: మాతాశిశు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ అనురాగ్ జయంతి వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్యాధికారులతో మెటర్నల్ డెత్‌పై సమీక్ష నిర్వహించారు. గతంలో ప్రసూతి సమయంలో చనిపోయిన గర్భిణులు, శిశువుల వివరాలపై ఆరాతీశారు. ఇందుకు గల కారణాలు తెలుసుకొన్నారు. భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చేపట్టాల్సిన జాగ్రత్తలపై వైద్యుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణులకు చెకప్‌లతోపాటు హైరిస్క్ కేసులను గుర్తించి మెరుగైన ట్రీట్‌మెంట్ అందించాలన్నారు. గర్భిణుల్లో ఏమైనా అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే వారిని అప్రమత్తం చేసి, సంబంధిత మెడికల్ ఆఫీసర్‌కు నివేదించేలా చూడాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, డిప్యూటీ వైద్యాధికారులు రజిత, శ్రీరాములు, సంతోష్, సూపరింటెండెంట్లు మురళీధర్‌రావు, మహేశ్‌రావు, వైద్యులు నయీమా, ఉమ, మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై దృష్టిసారించాలి

రుద్రంగి, ఫిబ్రవరి 7: పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య సూచించారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ప్రత్యేకాధికారి ఎంపీడీవో శంకర్, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, అధికారులు, నాయకులతో కలిసి ఎంపీపీ, జడ్పీటీసీ శ్రమదానం నిర్వహించారు. ఈ నెల 15వ తేదీ వరకు గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక్కడ నాయకులు గంగం మహేశ్, చెప్యాల గణేశ్, కార్యదర్శి రాందాస్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.

బోయినపల్లి, ఫిబ్రవరి 7: పారిశుధ్య విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కోరెంగ్రామ ప్రత్యేకాధికారి, తహసీల్దార్ పుష్పలత హెచ్చరించారు. బుధవారం ఆమె కొరెం పంచాయతీలో సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇక్కడ ఎంపీటీసీ డబ్బు మమత, సృజన్‌రెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నిర్మల, రేషన్‌డీలర్ వెంకటరెడ్డి, తడక పద్మ ఉన్నారు.

మాజీ కో ఆప్షన్ సభ్యుడికి సన్మానం



బొప్పాపూర్‌లో గోవర్ధన్‌గౌడ్‌ను సన్మానిస్తున్న పీఏసీఎస్ డైరెక్టర్ సతీశ్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 7: బొప్పాపూర్ గ్రామ పంచాయతీ కోఆప్షన్ మాజీ సభ్యుడు చిదుగు గోవర్ధన్‌గౌడ్‌ను పీఏసీఎస్ డైరెక్టర్ ల్యాగల సతీశ్‌రెడ్డి బుధవారం సన్మానించారు. బొప్పాపూర్‌లో పలువురు పేదలు, గ్రామానికి గోవర్ధన్‌గౌడ్ అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు, ఇక్కడ నాయకులు కొండాపురం బాల్‌రెడ్డి, ల్యాగల రజిత, అశ్వాక్, వంగ హేమలత, ముత్యాల కిష్టారెడ్డి, తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల మానేరువాగులో గంగభవానీ ఆలయం వద్ద ఏర్పాట్లు

గంభీరావుపేట మండలం భీమునిమల్లారెడ్డిపేటలోని గుట్టపై శ్రీ సీతారామచంద్ర ఆలయం

పోదాంపదా.. జాతరకు

- రేపటి నుంచి మాఘ అమావాస్య వేడుకలు
- వేలాదిగా తరలిరానున్న భక్తజనం
- ఉత్సవాలకు ముస్తాబవుతున్న ఆలయాలు
- ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

మాఘ అమావాస్యను పురస్కరించుకుని జిల్లాలోని పలు ఆలయాలు ఉత్సవాలకు ముస్తాబవుతున్నాయి. సిరిసిల్ల పట్టణంలోని మానేరులో జరిగే గంగాభవానీ, మడేలేశ్వర, సిరిసిల్ల శివారులోని శ్రీ రామలింగేశ్వర స్వామి (రామప్ప) ఆలయం, కోనరావుపేట మండలం మామిడిపల్లిలోని రాములోరి గుట్ట, గంభీరావుపేట మండలం భీముని మల్లారెడ్డిపేటలోని హనుమాన్ ఆలయం, ఎల్లారెడ్డిపేట మండలం కేశుపెరుమాండ్ల స్వామి ఆలయం, ముస్తాబాద్ మండలం చీకోడులోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శుక్రవారం జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరానుండగా, ఆలయ కమిటీల నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు.

- రాజన్న సిరిసిల్ల, (నమస్తే తెలంగాణ)/ కోనరావుపేట, ముస్తాబాద్, ఫిబ్రవరి 7



కోనరావుపేట: మామిడిపల్లి గ్రామంలోని సీతారామస్వామి ఆలయం

సిరిసిల్ల పట్టణంలోని మానేరులో జరిగే గంగాభవానీ, ఆ పక్కనే ఉన్న మడేలేశ్వర, రామప్ప గుట్టల్లో వెలిసిన రామలింగేశ్వర ఆలయాల వద్ద శక్రవారం మాఘ అమావాస్య వేడుకలు నిర్వహించనున్నారు. శాంతినగర్‌లోని బైపాస్ రోడ్డు, సమీకృత కలెక్టరేట్ నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో గుట్టల మధ్య మానేరు ఒడ్డున వెలిసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి 800 ఏండ్ల చరిత్ర ఉన్నది. మాండవ్య మహాముని శివలింగాన్ని పూజిస్తూ, నది ఒడ్డున తపస్సు చేశాడు. శ్రీరాముడు ఇక్కడ శివుడికి పూజలు చేయడంతో శ్రీ రామలింగేశ్వరుడిగా రామప్పను పిలుస్తున్నారు. మాండవ్య మహాముని తపస్సు కారణంగా ఇక్కడ ప్రవహించే నదికి మానేరుగా నామకరణం చేసినట్లు సమాచారం. రామప్ప ఆలయ ఉత్సవాలకు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఇక్కడ స్వామివారికి కల్యాణం చేస్తే తప్పకుండా సంతానం కలుగుతుందని భక్తుల విశ్వాసం. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఆధ్వర్యంలో అధికారులు, కౌన్సిలర్లు ఏర్పాట్లను పరిశీలించారు.

గంగాభవానీ, మడేలేశ్వర ఆలయంలో..

సిరిసిల్ల పట్టణంలోని మానేరు వాగులో స్థానిక గంగ పుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగాభవానీ, రజక సంఘం ఆధ్వర్యంలో మడేలేశ్వర స్వామి జాతరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఉదయం ఆరు గంటల నుంచి గంగాభవానీ, మడేలేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయనున్నారు. మధ్యాహ్నం 12గంటలకు గంగాభవానీ, శంకరుల కల్యాణోత్సవాలు జరుగనున్నాయి. అర్ధరాత్రి వరకు జరిగే ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తుంటారు.

పాండవులు నివసించిన క్షేత్రం.. భీముని మల్లారెడ్డిపేట

గంభీరావుపేట మండల కేంద్రానికి తొమ్మిది కిలోమీటర్లు, సిరిసిల్ల జిల్లా కేంద్రానికి 26 కిలోమీటర్ల దూరంలో భీమునిమల్లారెడ్డిపేట గ్రామం ఉన్నది. పాండవులు వనవాసం సందర్భంగా ఇక్కడ తలదాచుకున్నట్లు చరిత్ర చెబుతున్నది. భీముడు సిర్రగోనె ఆడుతుండగా సిర్ర వెళ్లి పెద్ద బండరాయిలో పడగా, బండను ఎత్తి సిర్రను తీయడంతో మల్లారెడ్డిపేట గ్రామాన్ని అప్పటి నుంచి భీముని మల్లారెడ్డిపేట అని పిలుస్తున్నారు. ఇక్కడ చుట్టూ గుట్టలు, మధ్యలో వాగు. పచ్చని చెట్లతో పరవశింప చేసే ప్రకృతి జలపాతాలతో ఆహ్లాదంగా, కనులవిందుగా ఉంటుంది. గుట్టపైన రెండు అంతస్తులతో రాములోరి ఆలయం, ఎదురుగా భక్త హనుమాన్ మందిరాలు ఉన్నాయి. గుట్ట కింద కోనేరులో స్నానం చేసి ఆలయానికి వెళ్లి స్వామివారిని భక్తులు దర్శించుకుంటారు. ఈ ప్రాంతానికి కుటుంబాలు, పాఠశాలల విద్యార్థులు విహార యాత్రకు వస్తుంటారు. మాఘ అమావాస్య జాతర ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు.

మామిడిపల్లిలో రాములోరి ఆలయం..

ప్రాచీన కాలంలో ఈ ప్రాంతం దండకారణ్యం కావడంతో గుట్టపైన మహామునులు తపస్సు చేసి ఆలయాన్ని స్థాపించగా, గ్రామాన్ని మహామునిపల్లెగా పిలిచారు. రానురాను మామిడిపల్లిగా పేరొందింది. విశాలమైన ప్రాంతంలో పచ్చదనంతో కూడిన చెట్లతో రెండు గుట్టల మధ్య పెద్ద రాతిగుండు కింది భాగాన రాములోరు కొలువుదీరారు. గుడి గోపుర శిఖర ముందున హరేరామ.. హరేరామ.. అనే శబ్దాలు మధ్య రాత్రి వినిపించేవని పురాణం చెబుతోంది. ఆలయం కింది భాగాన గల బోరుబావి ఎంతటి కరువు పరిస్థితులో అయినా ఎండిపోదు. గుట్ట ముందుభాగాన ఉన్న మూలవాగులో భక్తులు సాన్నాలు ఆచరించి రాములోరిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం. ఇలా కొలవుదీరిన మామిడిపల్లి రాములోరి ఆలయం వేములవాడకు 15కిలోమీటర్ల దూరంలో ఉన్నది.

ఎల్లారెడ్డిపేటలోని కేశుపెరుమాండ్ల స్వామి ఆలయం..

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నది కేశుపెరుమాండ్ల స్వామి ఆలయం. చెన్న కేశవస్వామిని భక్తులు కేశుపెరుమాండ్లు అని పిలుస్తుంటారు. మాఘ అమావాస్య రోజున ఇక్కడ ఘనంగా జాతర జరుగుతుంది. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. జాతర కోసం ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. జాతర ఉత్సవాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నది.

చీకోడులో లక్ష్మీనర్సింహ స్వామి ఆలయం..

ముస్తాబాద్ మండలం చీకోడులో కాకతీయుల కాలంలో వెలిసిన లక్ష్మీనర్సింహ స్వామివారి ఆలయంలో మాఘ అమవాస్యను పురస్కరించుకొని ఈ నెల 8నుంచి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. 8న స్వామివారి ఊరేగింపు సేవ, స్వామివారి తిరుకల్యాణం, పూజ మంగళహారతి ప్రసాద వితరణ, స్వామివారి కల్యాణం, 9న ప్రత్యేపూజ, సహస్రనామార్చన, గుట్ట చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదక్షిణ, 10న రథోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సీఐల బదిలీలు

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 7: జిల్లాలో సీఐలను బదిలీ చేస్తూ మల్టీజోన్ ఐజీ తరుణ్‌జోషి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వేములవాడ రూరల్ సీఐగా విధులు నిర్వర్తిస్తున్న పీ కృష్ణకుమార్ ఐజీ ఆఫీస్‌కు రిపోర్టు చేయాలని, రామగుండం కమిషనరేట్ నుంచి ఎం శ్రీనివాస్‌ను ఇక్కడికి బదిలీ చేశారు. అలాగే సిరిసిల్ల డీసీఆర్బీ సీఐగా టీ సంజీవ్‌ను నియమిస్తూ ఉత్వర్వుల్లో పేర్కొన్నారు.

'ఓపెన్ స్కూల్' పరీక్ష ఫీజుల స్వీకరణ

సిరిసిల్ల, ఫిబ్రవరి 7: ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఈనెల 12నుంచి ఫీజులు స్వీకరిస్తున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ చల్వాజి నాగేశ్వర్‌రావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో ఓపెన్ స్కూల్‌లో ప్రవేశంపొందిన విద్యార్థులు ఏప్రిల్, మే నెలలో జరిగే పదో తరగతి, ఇంటర్ పరీక్షల కోసం మీ సేవ, టీఎస్ ఆన్‌లైన్ సెంటర్లలో పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు ప్రతి సబ్జెక్టుకు రూ.100 చొప్పున, ఇంటర్ విద్యార్థులు ప్రతి సబ్జెక్టుకు రూ.150, ప్రాక్టికల్ పరీక్షలకు రూ.150 చెల్లించాలన్నారు. ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 12 నుంచి 21 లోగా ఫీజు చెల్లించవచ్చని తెలిపారు.

సెస్ సిబ్బందికి వివరాలివ్వండి

వేములవాడ, ఫిబ్రవరి 7: గృహజ్యోతి పథకంలో భాగంగా వేములవాడ పట్టణ సెస్ పరిధిలోని వినియోగదారులు తమ సిబ్బందికి తగిన వివరాల అందించాలని సెస్ ఏఈ సిద్ధార్థ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ బిల్లింగ్ సిబ్బంది ఈనెలలో మీ ఇంటికి వచ్చినప్పుడు తప్పకుండా రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, జిరాక్స్ పత్రాలతోపాటు మొబైల్ నంబర్ అందజేస్తే వారు బిల్లింగ్‌డేటాలో వివరాలు నమోదు చేసుకుంటారని తెలిపారు. ఇప్పటివరకు బిల్లింగ్ అయిన వారు సెస్ ఆఫీస్‌లోని సెక్షన్ కార్యాలయానికి వెళ్లి వివరాలు అందజేసి నమోదు చేయించుకోవాలని సూచించారు.

బెదిరింపులకు పాల్పడిన ఒకరి అరెస్ట్

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 7: భూ తగాదాలో బెదిరింపులకు పాల్పడిన ఒకరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ ఉదయ్‌రెడ్డి బుధవారం వెల్లడించారు. తన భూమి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సిరిసిల్ల పట్టణం చంద్రపేటకు చెందిన తుంగ రాజుకు అదే గ్రామానికి చెందిన రమణారెడ్డి (ఓ పత్రిక రిపోర్టర్)ను సంప్రదించాడు. అయితే రమణారెడ్డి సమస్యను పరిష్కరించక ముందే రూ.3లక్షలతోపాటు వంద గజాల భూమిని ఇవ్వాలని ఈ నెల 5న రాజును బెదిరించాడు. ఈ క్రమంలో బాధితులు బుధవారం ఠాణాలో ఫిర్యాదు చేయగా, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.

వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీలు

కలెక్టరేట్, ఫిబ్రవరి 7: యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వాలీబాల్ చాంపియన్‌షిప్-2024 పోటీలు నిర్వహిస్తున్నామని జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి అజ్మీరా రాందాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు కలెక్టరేట్‌లోని యువజన క్రీడాశాఖ అధికారి కార్యాలయంలో ఈ నెల 15లోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాల కోసం ఆయా నంబర్లలో (94402-39783, 90594-65889, 75692-07411) సంప్రదించాలన్నారు.

యువకుడికి ఏడేండ్ల జైలుశిక్ష

గాంధీ చౌక్, ఫిబ్రవరి 7: ప్రేమ పేరుతో బాలికను వేధించిన కేసులో ఓ యువకుడికి ఏడేండ్ల జైలుశిక్ష, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, పోక్సో ఇన్‌చార్జి న్యాయమూర్తి ఎన్ ప్రేమలత బుధవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. వేములవాడ పట్టణంలోని ఓ కాలనీకి చెందిన యారం సాయికిరణ్ సమీప ప్రాంతినికి చెందిన బాలికను ప్రేమపేరుతో వేదించాడు. 7అక్టోబర్ 2016న బాధితురాలి ఇంటికి వచ్చి తన ప్రేమను ఒప్పుకోవాలని లేకుంటే చంపివేస్తానని బెదిరించగా, పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కోర్టులో కానిస్టేబుళ్లు సాక్షులను ప్రవేశపెట్టగా, పీపీ శ్రీనివాస్ వాదించారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువుకావడంతో సాయికిరణ్‌కు శిక్ష విధించారు.

ప్రజలకు ఇబ్బందులు కలుగనివ్వద్దు

ముస్తాబాద్, ఫిబ్రవరి 7: గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేకాధికారులు చూడాలని ఎంపీపీ జనగామ శరత్‌రావు కోరారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ప్రత్యేకాధికారులతో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. గ్రామాల్లో తాగునీటి సమస్య, హరితహారం మొక్కల సంరక్షణనను పర్యవేక్షించాలని సూచించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఎంపీడీవో రమాదేవి, తహశీల్దార్ గణేశ్ ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ముస్తాబాద్, ఫిబ్రవరి 7: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు ఎండీ నవాజ్ మండల విద్యా అధికారికి వినతిపత్రం ఇచ్చారు. నాణ్యమైన భోజనం ఇవ్వడం లేదని, మెనూ పాటించడం లేదంటూ విద్యార్థుల ఫిర్యాదు చేయగా, పాఠశాలను సందర్శించినట్లు తెలిపారు. ఇక్కడ నాయకులు చెవుల స్వామి, విద్యార్థి విభాగం పట్టణాధ్యక్షుడు చిలువేరి ప్రశాంత్, ఉపాధ్యక్షుడు ముక్క గుణశేఖర్, నాయకులు అభి, సునీల్, వంశీ, శివాజీ, అజయ్ ఉన్నారు

మత్తడి దుంకుతున్న మద్దికుంట పెద్దచెరువు

ముస్తాబాద్, ఫిబ్రవరి 7 : మల్లన్నసాగర్ నుంచి జలాలు ముస్తాబాద్ మండలానికి చేరుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం మద్దికుంట పెద్దచెరువు పూర్తిస్థాయిలో నిండి మత్తడి దుంకడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. మరో రెండు రోజుల్లో ముస్తాబాద్ చెరువులోకి మల్లన్నసాగర్ జలాలు చేరనున్నాయి.

పోటీలకు ఎంపిక

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 7: జాతీయ స్థాయి అథ్లెటిక్ పోటీలకు మాస్టర్ అథ్లెటిక్ జిల్లా కార్యదర్శి గొట్టెముక్కల శేఖర్ ఎంపికయ్యారు. గత జనవరి 30, 31తేదీల్లో జరిగిన వంద మీటర్ల పోటీల్లో ప్రతిభచాటి జాతీయస్థాయిలో చోటు దక్కించుకున్నారు. ఈనెల 8, 9, 10 తేదీల్లో హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించే పోటీల్లో పాల్గొననున్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 7: వరిలో మొగి పురుగు నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త, కోర్డినేటర్ మదన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. వరిలో సల్ఫైడ్ దుష్ప్రభావం, మొగిపురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం ఆయన వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లిలో రైతులకు అవగాహన కల్పించారు. ఇక్కడ ఏఈవో సాయికిరణ్, ఏఈవో అనూష ఉన్నారు.

ఉత్తమ